DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, డిసెంబర్ 17, 2025

## గ్రామాల సంపూర్ణ అభివృద్ధి జరిగేలా సర్పంచులు పని చేయాలి



- గ్రామస్తులందరినీ కలుపుకొని ముందుకు సాగాలి
- సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది
- ప్రజాస్వామికంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి
- గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

11లో




# అటవీ శాఖలో ఇష్టారాజ్యం

- కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చారా.?
- అనుమతుల వెనుక లక్షల లావాదేవీలు.?
- చిన్నతప్పిదం.. అన్ని శాఖలను వేలెత్తి చూపుతోంది
- తలలు పట్టుకుంటున్న ఫారెస్ట్ అధికారులు
- విజిలెన్స్ విచారణలో నివ్వరబోయే నిజాలు
- బదిలీ చేస్తారా.! సస్పెండ్ చేస్తారా.?
- రిజర్ ఫారెస్ట్ కేంద్రంగా మారిన అవినీతి వివాదం
- అడవి చాటు ఒప్పందంలో ఎవరెవరు?

## అక్రమాలకు అధికారిక ముద్ర!

రిజర్వ్ ఫారెస్ట్ సాక్షిగా ఇప్పుడు జిల్లా పరిపాలన తీవ్ర విమర్శల నడుమ నిలిచింది. అడవిలో జరిగిన అక్రమ పనుల వెనుక అధికారిక అనుమతుల పేరుతో భారీగా నగదు లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చారన్న ప్రచారం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఈ వ్యవహారానికి మరింత పదును పెడుతున్నాయి. అధికారిక ఉత్తర్వులు లేకుండానే అడవిలో పనులు సాగాయన్న సమాచారం వెలుగులోకి రావడంతో ఎవరి ఆదేశాలపై ఈ అనుమతులు జారీ అయ్యాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫైళ్లలో కనిపిస్తున్న సంతకాలు, మౌనంగా ఉన్న నిర్ణయాల వెనుక ఉన్న ఒప్పందాలు ఇప్పుడు అన్ని శాఖలను వేలెత్తి చూపుతున్నాయి. చిన్న తప్పిదంగా మొదలైన ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లా యంత్రాంగానికే మచ్చగా మారింది. ఈ అంశం బయటపడటంతో ఫారెస్ట్ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ వ్యవహారం పై విజిలెన్స్ దృష్టి కేంద్రీకరించినట్టు సమాచారం. విజిలెన్స్ విచారణలో బయటపడే నిజాలు జిల్లాలోనే అతిపెద్ద వివాదంగా మారే అవకాశముందని రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ సాగుతోంది.

- మణుగూరు, డిడి9 వార్త



2లో



5లో

## శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం!

- ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ
- అభినందించిన సదాశయ ఫౌండేషన్

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ!

- మిలట్రీ చీఫ్, రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్ అలజడి
- పోలీసులకు పట్టుబడ్డట్టా? లొంగిపోయినట్లా?
- ములుగు జిల్లాలో కలకలమైన దామోదర్ లొంగుబాటు
- తాడ్వాయి మండలం కాల్వపెల్లిలో కలవరం

12లో



## మేడారం ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్టీసీ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

- ఆర్టీసి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలే
- మహిళలకు ఉచిత ప్రయణం వినియెగించుకోవాలే
- భక్తులకు అన్నివిదాలుగా ఆర్టిసి సౌకర్యం కల్పిస్తుంది
- ఆర్టీసీ ఎండీ వైస్ చైర్మెన్ వై.నాగిరెడ్డి

7లో





# అటవీ శాఖలో ఇష్టారాజ్యం

## అక్రమాలకు అధికారిక ముద్ర!



- కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చారా.?
- అనుమతుల వెనుక లక్షల లావాదేవీలు.?
- చిన్నతప్పిదం.. అన్ని శాఖలను వేలెత్తి చూపుతోంది
- తలలు పట్టుకుంటున్న ఫారెస్ట్ అధికారులు
- విజిలెన్స్ విచారణలో నివ్వరబోయే నిజాలు
- బదిలీ చేస్తారా.! సస్పెండ్ చేస్తారా.?
- రిజర్ ఫారెస్ట్ కేంద్రంగా మారిన అవినీతి వివాదం
- అడవి చాటు ఒప్పందంలో ఎవరెవరు?



**మణుగూరు, డిసెంబర్ 16, డిడి9 వార్త :** రిజర్వ్ ఫారెస్ట్ సాక్షిగా ఇప్పుడు జిల్లా పరిపాలన తీవ్ర విమర్శల నడుమ నిలిచింది. అడవిలో జరిగిన అక్రమ పనుల వెనుక అధికారిక అనుమతుల పేరుతో భారీగా నగదు లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చారన్న ప్రచారం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఈ వ్యవహారానికి మరింత పదును పెడుతున్నాయి. అధికారిక ఉత్తర్వులు లేకుండానే అడవిలో పనులు సాగాయన్న సమాచారం వెలుగులోకి రావడంతో ఎవరి ఆదేశాలపై ఈ అనుమతులు జారీ అయ్యాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫైళ్లలో కనిపిస్తున్న సంతకాలు, మౌనంగా ఉన్న నిర్ణయాల వెనుక ఉన్న ఒప్పందాలు ఇప్పుడు అన్ని శాఖలను వేలెత్తి చూపుతున్నాయి. చిన్న తప్పిదంగా మొదలైన ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లా యంత్రాంగానికే మచ్చగా మారింది. ఈ అంశం బయటపడటంతో ఫారెస్ట్ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఫీల్డ్ స్థాయిలో జరిగిన అక్రమాలకు పైస్థాయి నుంచి వచ్చిన సంకేతాలే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. అడవి చాటున సాగిన అనుమతి దందాలో ఎవరు కీలక పాత్ర పోషించారన్నది ఇప్పటికీ స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. శాఖల మధ్య నిందారోపణలు పెరుగుతుండగా, నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం పై విజిలెన్స్ దృష్టి కేంద్రీకరించినట్టు సమాచారం. విచారణలో కీలక ఫైళ్లు, అనుమతుల జారీ విధానం, నగదు లావాదేవీలపై లోతైన పరిశీలన జరగనున్నట్టు తెలుస్తోంది. విజిలెన్స్ విచారణలో బయటపడే నిజాలు జిల్లాలోనే అతిపెద్ద వివాదంగా మారే అవకాశముందని రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రజా ధనం, అటవీ సంపదతో ఆటలాడిన వారికి ఈసారి తప్పించుకునే మార్గం ఉండదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

### బదిలీ చేసారా..? సస్పెండ్ చేస్తారా.?

అడవిని కాపాడాల్సిన అటవీ శాఖే అడవిని అమ్ముకుందన్న ఆరోపణలు మణుగూరు ప్రాంతాన్ని కుదిపేస్తున్నాయి. అవినీతి ముద్ర పడిన అధికారుల పై బదిలీ సరిపోతుందా..? లేక సస్పెన్షన్ సుత్తి తప్పదా..? అన్న ప్రశ్న ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా మోగుతోంది. “పాము కాలు పట్టి ఊరంతా ఊపినట్టు” ఈ వ్యవహారం రోజురోజుకు మరింత ముదిరుతోంది. అనుమతులు ఉన్నాయంటూ నిన్న మీడియాకు చెప్పిన అధికారులు, అదే నోటితో ఈ రోజు లేవంటూ మాట మార్చడం వెనక అసలు కథ ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. అనుమతులే లేనప్పుడు అడవిలో రహదారి ఎలా పుట్టిందన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు. “దొంగకు తాళం, తాళానికి దొంగ” అన్నట్టు వ్యవహారం సాగిందన్న ఆరోపణలు బలపడుతున్నాయి. రోడ్డు వేస్తున్న వేళ నోర్లు మూగబోయాయా..? లేక మామూళ్ల మత్తులో కళ్లకు గంతలు కట్టుకున్నారా..? అన్న అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయి. చెట్లు నరికితే నేరమని తెలిసిన అధికారులే చేతులు కడిగి కూర్చున్నారంటే “ఇంట్లో ఇల్లు తగలబడితే పక్కింటి నీళ్లు ఎందుకు?” అన్న ప్రశ్న సహజంగా వస్తోంది. మర్కోడు గుండాల ప్రాంతంలో ఇదే తరహా అడవి విధ్వంసానికి ఐఏఎస్ స్థాయి అధికారినే సస్పెండ్ చేసి కేసులు నమోదు చేసిన ఉదాహరణలు ఉన్నా, ఇప్పుడు మాత్రం వనశాఖపై మృదువైన చూపు ఎందుకు అన్నదే పెద్ద చర్చ. “పెద్దలకు చట్టం వేరు.. చిన్నలకు శిక్ష వేరు” అన్న భావన ప్రజల్లో బలంగా పాతుకుపోతోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా వ్యవహారం బయటపడిన తరువాతే పైస్థాయి అధికారులు కదులుతున్నారా..? లేక అంతా తెలిసే మౌన ముద్ర వేశారా..? అన్న అనుమానాలు విజిలెన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అడవిని కాపాడాల్సిన వ్యవస్థే అడవిని ముక్కలు చేసి అమ్మిందన్న ఆరోపణలతో వనశాఖపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇప్పుడు ప్రజలు కోరేది ఒక్కటే బదిలీలతో కథ ముగియకూడదు, సస్పెన్షన్లు కేసులతో నిజం బయటపడాలి. లేదంటే “నిప్పు లేకుండా పొగ రావదు” అన్న నానుడి ఈ వ్యవహారానికి శాశ్వత ముద్రగా మిగిలిపోతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

### అడవిని నాశనం చేస్తే శిక్ష తప్పదు..!

మణుగూరు ప్రాంతంలో వెలుగు చూస్తున్న అడవి విధ్వంసం ఆరోపణలు ఇప్పుడు అటవీ శాఖపై తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. అడవిని కాపాడాల్సిన అధికారులే అనుమతులు లేకుండా రహదారులు వేసేందుకు మౌన మద్దతు ఇచ్చారన్న ఆరోపణల నేపథ్యంలో బదిలీలతో సరిపెట్టాలా..? లేక సస్పెన్షన్, క్రిమినల్ కేసులు తప్పవా..? అన్న ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. దేశవ్యాప్తంగా అడవిని నాశనం చేసిన ఘటనల్లో ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ -1980, ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ -1927 ప్రకారం ఉన్నతాధికారుల నుంచే శిక్షలు పడ్డ ఉదాహరణలు ఉన్నాయి. మర్కోడు-గుండాల ప్రాంతంలో అడవి నరికివేతకు అనుమతులిచ్చిన కేసులో ఐఏఎస్ స్థాయి అధికారి సస్పెండ్ కావడంతో పాటు కేసులు నమోదు చేశారు. ఉత్తరాఖండ్, ఛత్తీస్ గఢ్ వంటి రాష్ట్రాల్లో డీఎఫ్ఓలు, రేంజ్ అధికారులు సస్పెండ్ అయ్యి విభాగీయ విచారణలు ఎదుర్కొన్నారు. కాంట్రాక్టర్లు, గుత్తేదారులపై జైలు శిక్షలు, భారీ జరిమానాలు, యంత్రాల స్వాధీనం వంటి కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. జాతీయ హరిత ట్రిబ్యునల్ అక్రమ రోడ్ల తొలగింపు, పర్యావరణ పరిహారం విధిస్తూ “అనుమతి లేకుండా అడవిని తాకితే అది నేరమే” అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మణుగూరు లోనూ చట్టం తన పని చేయాలన్న డిమాండ్ బలపడుతోంది. బదిలీలతో కథ ముగిస్తే న్యాయం కాదని, బాధ్యులపై సస్పెన్షన్, కేసులు నమోదు చేసినప్పుడే అడవులకు రక్షణ లభిస్తుందని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజా సమస్యలు పట్టింపు లేని అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**




ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిశీలనలో భాగంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి ఆధ్వ ర్యంలో మూత్రశాలలను పరిశీలించడం జరిగింది. నూతన బస్టాండ్ నిర్మాణంలో భాగంగా గతంలో ఉన్న మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మాణ పనులకు (సిమెంటు బస్తాలు ఇతర సామాగ్రి) కోసం ఉపయో గిస్తున్న తరుణంలో ఆయా ముత్ర శాలలు మరుగుదొడ్లు ఉపయోగంలో లేకుండా పోయాయని దానివల్ల ములుగు జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల పది మండలాలు నుండి వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు అందరు కూడా మూత్రశాలలు మరుగు దొడ్లు లేక చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆరోపించారు. అనంతరం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా నూతన బస్టాండ్ నిర్మాణం కోసం పాత బస్టాండ్ ను కూల్చివేసి పక్కనే ఉన్న నూతనంగా 12 నుండి 18 లక్షల బడ్జెట్ ప్రజాదనంతో నిర్మించి కనీసం సంవత్సర కాలం పూర్తి కాకుండానే నూతన బస్టాండ్ నిర్మాణంలో భాగంగా ఆయా మూత్రశాలలు మరుగుదొడ్లను ఉపయోగంలో లేకుండా నిర్వీర్యం చేస్తు న్న పరిస్థితి దానివల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం పక్కనే ఉన్న మున్సిపాలిటీ పరిధిలోని మూత్రశాలల మరుగుదొడ్లను గతంలో ఎప్పుడో నిర్మాణం పూర్తయినప్ప టికీ ఇప్పటివరకు ఆయన నిర్మాణానికి సంబంధించిన బడ్జెట్ నిధులు విడుదల చేయకుండా ఆయా మూత్రశాల మరుగు దొడ్లను ఉపయోగంలోకి తీసుకురాకుండా గతంలో గ్రామపంచాయతీ అధికారులు, డిపివో, ఇప్పుడు మున్సిపాలిటీ అధికారులు, మండల పరిషత్ అధికారి నిర్లక్ష్యం చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పరి శీలన వరకే పరిశీలించి వదిలేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చినప్పటి నుండి ములుగు లో గతంలో నిర్మించిన నూతన నిర్మాణాలను కూల్చేస్తూ ఆయా నిర్మాణాలకు కేటాయించిన బడ్జెట్ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఇక్కడ 12 లక్షలు నుంచి 18 లక్షలు మూత్ర శాల నిర్మాణం అలాగే మేడారంలో చిన్న జాతర తరుణంలో క్యూ లైన్ ల కోసం కోటి రూపాయల బడ్జెట్ తో ఏర్పాటు చేసిన షెడ్డు ను నిర్వీర్యం చేస్తూ ప్రజాధనాన్ని నీళ్ల పాలు చేస్తున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ములుగు జిల్లా కేంద్రం బస్టాండ్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి మూత్రశాలలు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకు రావాలి. బస్టాండ్ నిర్మాణం పూర్తి కావడాని కి ఇంకా ఆరు నెలలు సంవత్సరకాలం పట్టే పరిస్థితి ఉంది. కాబట్టి మున్సిపాలిటీ పరి ధిలోని మూత్రశాలలను త్వరితగతినంగా ప్రజల అవసరాలరీత్యా ఉపయోగం లోకి తీసుకురావాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరిని సమీక రించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, చంటి రాజేందర్, మురళి, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

---

# కలెక్టర్ డీపీ ఫేక్ అకౌంట్

**భూపాలపల్లి డిసెంబర్ 16( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఫోటోలు డిపి గా పెట్టుకొని ఫేక్ అకౌంట్లతో పలువు రుని డబ్బుల కోసం ఇబ్బందులు పెడుతు న్న సంఘటన పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్ర కటనలో పేర్కొన్నారు. తన ఫోటోను ప్రొ ఫైల్‌గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ వ్యక్తులకు, అధికారులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని , ఇటువంటి సందేశాల కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ప్రజ లకు సూచించారు.జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హోదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరఫున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన సూచించారు.




---

# సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

## - ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

**భూపాలపల్లి డిసెంబర్ 16 ( డిడి 9వార్త )**



జిల్లాలో మూడో విడత గ్రామపంచాయ తీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నిక లు కాటారం సబ్ డివిజన్ లోని కాటారం ,ముత్తారం, మహాదేవపూర్, కొయ్యూరు మండలాలలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 570 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పూర్తిస్థాయి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను విడిచిపెట్ట రాదని ఆదేశించారు. రూట్ మొబైల్ అధికారు లు తమకు కేటాయిం చిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిం చాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణాని కి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందిం చాలని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్ని కల నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థు లు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా ని షేధమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, నిబంధ నలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధన లు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ తెలిపారు.

---



# మేడారం ఆలయ పునర్నిర్మాణ ఫ్లోరింగ్ పనులను పర్యవేక్షించిన ఎస్పి

**డీ డీ 9, వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ ఈ రోజు మేడారం ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా జరుగుతున్న ఫ్లోరింగ్ పనులు మరియు ప్రకారం గోడ నిర్మాణ పనులను పరిశీలిం చారు.

ఎస్ పి పనుల పురోగతిని సమీ క్షించారు సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్‌తో మాట్లాడా రు. పనుల్లో ఆలస్యం జరగకుండ ఉండేందుకు పగలు రాత్రి విరామం లేకుండా పనులు చేపట్టాలని కాంట్రా క్టర్‌కు ఆదేశించారు.

భక్తుల సౌకర్యం, భద్రత దృష్ట్యా పునర్నిర్మాణ పనులు నాణ్యత ప్రమా ణాలను పాటిస్తు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖ అధికారులకు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వారికీ విద్యుత్ సదుపాయం కల్పించి రాత్రి సైతం పని చేసే వీలు కల్పించా లని ఆదేశించారు.

---



# సింగరేణి మారుపేర్లు విజిలెన్స్ కేసుల సమస్యలకై నిరసన ధ్వనులు

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 17:**

సింగరేణిలో 'మారుపేర్లు' మరియు 'విజిలెన్స్ కేసుల' సమస్య లను వెంటనే పరిష్కరించాలి ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి సభలో ఇచ్చిన హామీని నెరవేర్చాలి ఆర్జీ1 ఏరియా, 11వ ఇంక్లైన్ గనిపై వాల్ స్టిక్కరింగ్ నిరసన సింగరేణి లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్లు (అలియాస్ పేర్లు ) మరియు విజిలెన్స్ కేసుల సమ స్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నేడు ఆర్జీ1 ఏరియా, 11వ ఇంక్లైన్ గని వద్ద బాధిత కార్మికులు వాల్ పేపర్ స్టిక్కరింగ్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్మి కులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో భూపాలపల్లి సభలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన మాటను గుర్తుచేశారు. మారుపేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల కారణంగా ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా నని నాడు సీఎం హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే నెరవేర్చి కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. అలాగే, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ (ఏఐటీయూసీ ) లీగల్ విభాగం వద్ద పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యపై సంఘం నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించా లని విజ్ఞప్తి చేశారు. తక్షణమే సంస్థ అధికారులతో గానీ, ప్రభుత్వంలోని పెద్దలతో గానీ చర్చించి, ఈ న్యా యపరమైన చిక్కులను తొలగించి, కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యో గాలు దక్కేలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మంత్రి ని కలిసిన అడవి శ్రీరాంపూర్ నూతన పాలకవర్గం

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుదిల్ల శ్రీధర్ బాబు ను నూతనంగా ఎన్నుకోబడిన అడవి శ్రీరాంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో సోమవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంత అత్యధిక (1078) మెజార్టీ సాధించినందుకు కష్టపడ్డ , ప్రతి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా అభినందనలు తెలియజేసి గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజల మన్నలను, ఆశీస్సులను పొందాలని సూచించడం జరిగింది.

# విలోచవరం లో ఉచిత ఇసుక కు బ్రేక్

- **మొసళ్ల అభయారణ్య పరిధిలో ఇసుక లోడింగ్‌కు అటవీశాఖ బ్రేక్...**

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

మంథనీ నియోజకవర్గంలోని విలోజవరం గ్రామ శివారులో గోదావరి నదిపై గత ఏడాది క్రితం ప్రారంభించిన ఉచిత ఇసుక రవాణా పథకానికి అటవీశాఖ అధికారులు తాత్కాలికంగా అడ్డుకట్ట వేశారు. శుక్రవారం అటవీశాఖ అధికారులు ఇసుక లోడింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి, వెంటనే పనులను నిలిపివేశారు.

ఇసుక లోడింగ్ జరుగుతున్న స్థలం గ్రామ శివారులోని మొసళ్ల అభయారణ్యం (Crocodile Sanctuary) పరిధిలోకి వస్తుందని, అటవీ సంరక్షణ చట్టాల ప్రకారం ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు, లోడింగ్ నిషేధమని అధికారులు స్పష్టం చేశారు. వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యకలాపాలు కొనసాగితే పర్యావరణానికి, జీవ వైవిధ్యానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు తెలిపారు.

ఈ నిర్ణయంతో ఉచిత ఇసుక రవాణాపై ఆధారపడి ఉన్న స్థానికులలో గందరగోళం నెలకొంది. మరోవైపు, చట్ట పరిధిలో ప్రత్యామ్నాయ ప్రాంతాలను గుర్తించి ఇసుక సరఫరా కొనసాగించే అవకాశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అటవీశాఖ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఇసుక కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు.



# బీహార్ లో జరిగే ఐ ఎఫ్ టీ యూ,జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 17:**

డిసెంబర్. 20,21(కేహల్గాం.ఎన్ టీ పీ సీ) బీహార్లో జరిగే ఐ ఎఫ్ టీ యు జాతీయ జనరల్ కౌన్సిల్ ను. జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యు, పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్యుల సమావేశం గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు ఆఫీసు లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ ఐ ఎఫ్ టి యు. దేశంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకోవడం కోసం జాతీయస్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించుకుంటుందని వారు తెలిపారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు మరణ శాసనం విధించిందన్నారు.ఎన్నికల్లో నరేంద్ర మోడీ, అమిష్యాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఉపాధి భద్రత, ఏటా రెండు కోట్ల కొలువులు , బేటి బచావో బేటి పడావో లాంటి మాటలు నీళ్ల మూటగా మారిందన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం శథ విధాల ప్రయత్నించిన కార్మిక ప్రతిఘటనతో తాత్కాలికంగా వెనక్కి తగ్గిందన్నారు.నేడు కార్పొరేట్ అధిపతుల ఒత్తిడితో, కార్మిక వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం అమలు చేస్తూ దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పజెప్పే కుట్ర చేస్తోందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం మోడీ సర్కార్ తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు.ప్రభుత్వరంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తోందని నిత్యవసర సరుకుల ధరలను పెంచి, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ ,ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తీస్తున్నారని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన నరేంద్ర మోడీ, అమిత్యాషాలు శ్రమజీవుల మధ్య మత వైషామ్యాలు , వివాదాలను తీవ్రం చేస్తోందని వారు తెలిపారు. ప్రజాస్వామిక హక్కులను పాతర వేసి, జీవించే హక్కును నరేంద్ర మోడీ ప్రభుత్వం హరిస్తుందని వారు అన్నారు.మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని బారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ప్రజలకు అందకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వర్ధమాన భారతావనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కార్యాచరణ రూపొందించుకోవడం కోసం నిర్వహిస్తున్న ఐ ఎఫ్ టీ యు జాతీయ జనరల్ కౌన్సిల్ దోహదపడుతుందని ఈ యొక్క జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, జిల్లా నాయకులు ఐ రాజేశం, జీ మల్లేశం, ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్.తదితరులు పాల్గొన్నారు.




# ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్లు ఎత్తుకెళ్లిన దొంగలు ...

- **రేగల్ల,భట్టుపల్లి తరచూ జరుగుతున్న దొంగతనాలు..**

**కరకగూడెం : డిసెంబర్ 16 (డి డి9 వార్త)**

కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మోడెపు పెద్ద వెంకన్న పొలంలో ఉన్న 25 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్‌ను గుర్తుతెలియని దొంగలు పగలగొట్టి అందులోని విలువైన కాపర్ వైర్లను ఎత్తుకెళ్లిన ఘటన మంగళవారం మరోసారి చోటుచేసుకుంది. ఇది ఒకసారి జరిగిన ఘటన కాకుండా, ఈ ప్రాంతంలో తరచూ ఇలాంటి దొంగతనాలు జరుగుతుండటంతో రైతులు, గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది.



వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ధ్వంసమవడంతో పంటలకు నీరు అందించే మోటార్లు నిలిచిపోయాయి. దీంతో సాగు పనులు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. గతంలో కూడా ఇదే ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్లపై దాడులు జరిగాయని, దొంగలు నిర్బంధం లేకుండా కాపర్ ఎత్తుకెళ్లిపోతున్నారని రైతులు వాపోతున్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడమే దొంగలకు అవకాశంగా మారిందని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఏఈ రాజశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ట్రాన్స్ఫర్మర్ పూర్తిగా దెబ్బతిన్నదని, కాపర్ వైర్లు మొత్తం అపహరించబడినట్లు ఆయన తెలిపారు. జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పారు. ట్రాన్స్ఫర్మర్ మరమ్మతులు చేసి త్వరలోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

గ్రామంలో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని, పోలీస్ శాఖ పర్యవేక్షణ బలపర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరుసగా జరుగుతున్న ఈ దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, విద్యుత్ శాఖ వారికి, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావును

# కలిసిన బిజెపి నేత ములుమూరి శ్రీనివాస్

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం సెంటనరీ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ మరియు కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు దోతుల సురేష్ మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావును జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించినారు. అనంతరం మంథని నియోజకవర్గంలోని గతంలో రాజస్థాన్ మాజీ రాజ్యసభ సభ్యుడు అట్కిన్సన్ ఎంపీ లాడ్స్ నుండి రామగిరి కిల అభివృద్ధికి మంజూరు చేసిన విషయం గుర్తు చేస్తూ అదే విధంగా విద్యాసాగర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం పాదయాత్ర నిర్వహించిన వారిలో పాదయాత్ర కోసం అప్పటి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య గారితో పాదయాత్ర విజయవంతం కోసం అహర్నిశలు పార్టీ కోసం మీరంతా కష్టపడడం జరిగిందని విద్యాసాగర్ రావు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇక్కడి స్థానిక సమస్యల గురించి ములుమూరి శ్రీనివాస్ విద్యాసాగర్ రావు కు చెబుతూ సింగరేణిలో అనేకమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నప్పటికీ వారికి మినిమం వేతనం సింగరేణి ఇవ్వడం లేదని ఇక్కడ జేఎన్టీయూ కళాశాల ఉన్నప్పటికీ విద్యార్థులకు సరైన బోధన సిబ్బంది మరియు అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులో లేకపోవడం ఉన్నాయని ఇక్కడి ఈ ప్రాంతంపై



సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు ఇక్కడ ఖర్చు చేయకుండా వేరే నియోజకవర్గంలో వినియోగించడంపై ఆయన దృష్టికి తీయడం జరిగిందని మరియు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని శ్రీనివాస్ , విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకువెళ్లినాడు ఆయన వెంట బిజెపి నాయకుడు దోతుల సురేష్ ఉన్నారు.

# భలే అద్భుతం,,,ఆదివాసీల కళారూపం..!!

- మేడారం వెల్లె అర్చిగేటు వద్ద ఆవరించిన చిత్రకళలు,,
- ఉట్టిపడుతున్న ఆదివాసీ సంప్రదాయం, సంస్కృతి,,,
- చూపరులను ఆశ్చర్య పరుస్తున్న ఈ పనులు,,



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 16**

ఆదివాసీల సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడె విధంగా కళారూపాలు అబ్బుర పరుస్తున్నాయి, ఆదివాసిగూడెంలలో కనిపించె ఈసంప్రదాయాలు తాడ్వాయిలోని మేడారం వెల్లె అర్చిగేటు వద్ద ఏర్పాటు చేయడం ఎంతో అదృష్టంగా ఉంది, మేడారం మహజాతరకు వచ్చె దేశ, విదేశాల యాత్రికులు చూసెవిధంగా రూపొందించారు తాడ్వాయిలొ ప్రధానరోడ్డు వద్దనె మేడారం దారిపై ఏర్పాటుచేశారు. మేడారం వెల్లె రోడ్డుకు ఈచిత్రకళాలు నిలబెట్టడం ఆదివాసీ గూడెంలను లోపలికి వెల్లి చూసినట్లుగా ఉన్నాయి, కని విని ఎరుగని విధంగా ఈ చిత్రాలను మలిచారు,అడవుల్లొ గుట్టల మద్యన నివశించె గిరిజనులు బాహ్యప్రపంచానికి దూరంగా ఉంటున్నారు, ఇప్పటికి తాడ్వాయి మండలం లింగాల,బందాల,అల్లిగూడెం నర్సాపురం, కొండపర్తి, గొత్తెకోయ గిరిజనులు మొండ్యాలతోగు, జలగలంచ, కాల్వపెల్లి సమీపంలొని నీలాలతోగు, ముసలమ్మపెంట, అడవుల్లొ సంప్రదాయంగా బతుకుతున్నారు ప్రపంచానికి దూరంగా తప్పులేదు వాల్లెచేసుకుంటుకన్నారు ప్రభుత్వ పథకాలు అంటె ఏముటొ ఆ గూడెంలకు చేరలేదని అంటున్నారు

**మంత్రిసీతక్కకృషియె ,,,,!!**

శిశు,సంక్రేమ, పంచాయితీరాజ్ శాఖల మంత్రి సీతక్క కృషియె అని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు చెప్పడం జరిగింది,ఇలాంటి ఏర్పాట్లు మరెవ్వరు ఇలాంటి సంస్కృతి,రాబోయె తరలు మా పెద్దలు ఏవిధంగా జీవించారు అనేది ముందెతరాల ఆదివాసి యువతీ, యువకులు చూసిముచ్చటి పడాతారు, అందుకనె ఆదివాసి గుడెంలు కనుమరుగు కాకముందె చూపిస్తున్నారు ముందుచూపు ఎంతబాగా ఉందొ తెలుస్తుంది,పొరుగుదేశాల ప్రముఖులు ఈచిత్రాలను చూసి ఓ అదివాసి గిరిజనులు ఈవిధంగా జీవనవిధానం నడిచి ఉందా? అని వాళ్లకు వాల్లుప్రశ్నించుకోవాలె అనె విధంగా,ఆచిత్రరూపాలు ఎంతొ అద్భుతంగా మలిచారు ఉన్నాయి, ఆదివాసి గుడెంలకు వెల్లనవసరం లేదు ఇక్కడ ఈ చిత్రరూపాలను చూస్తె అర్థమవుతుంది, గూడెంలకు వెల్ల వసతి లేదని అంటున్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు: ఎస్పి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలులో ఉంటుందని,పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదనీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదనీ,ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలన్నారు. ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దనీ సూచించారు. జిల్లాలో ఎన్నికలు జరిగే డోర్నకల్, కురవి, సీరోల్, మరిపెడ, గంగారం, కొత్తగూడ మండలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా (05)



డిఎస్పీలు, (15)సీఐలు, (50) మంది ఎస్.ఐలు సుమారు 1000సిబ్బందితో పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.

గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి

**అంతర్గాం పాలకుర్తి (డి డి 9 వార్త): డిసెంబర్16**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మా ఇంటిలో నీ కుటుంబ సభ్యులు ఇద్దరు కూడా అయ్యప్ప మాల వేసుకోవడం జరుగుతుందని అలాగే మహా పడి పూజా కార్యక్రమం అయ్యప్ప స్వాములను పిలిపించి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనక చేసి స్వాములకు భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందని, అలాగే గ్రామంలోని మండలంలోని ప్రజలు, వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా బాగుండాలని ఆ అయ్యప్ప స్వామికి వేడుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, కుమారులు మట్ట శ్రావణ్ దంపతులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శ

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్ తండ్రి మృతి చెందగా మంగళ వారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన దేవునూరి లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం..!

- ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ
- అభినందించిన సదాశయ ఫౌండేషన్

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

తల్లి చూపిన దారి...

కూతురు ఎంచుకున్న గమ్యం...

మానవత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు తల్లి, బిడ్డ. రామగుండం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు. మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద... సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు. మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు. తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితో పాటు తాను కూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరించారు. ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా సలహాదారు తడబోయిన్న రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మా చారి, వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కేంద్ర ప్రభుత్వ దివాలా కోరుతనం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం కేంద్ర ప్రభుత్వ దివాళా కోరు తనానికి నిధర్శనమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఈ విధానం వల్ల ప్రతిపక్ష రాష్ట్రాలను బెదిరింపులు చేయడానికి మాత్రమే వర్తిస్తుంది అన్నారు. పనిదినాలను పెంచడం సరే కానీ రోజుకు ఎన్ని డబ్బులు ఇస్తారో చెప్పక పోవడం చూస్తుంటే జీ ఎస్ టి తగ్గింపు లాగానే ఉంది అన్నారు. కనుక వెంటనే గతంలో ఉన్న పేరును, విదివిదానాలు తొలగించకుండ ఇంకా మెరుగ్గా మారిస్తే బాగుంటుంది అని సూచించారు.



## మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన నూతన సర్పంచులు

**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

స్థానిక సంస్థల ఎన్నికలు ఇటీవల గెలిచిన నూతన సర్పంచ్ ఆర్ల నాగరాజు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును కలిసి, ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి పలు సూచనలు తెలియజేశారు.



## శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు..

**డిడి 9 వార్త బ్యూరో/ కేసముద్రం,డిసెంబర్ 16:**

మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో తరాల సంపత్ గురు స్వామి దివ్య హస్తములచే ఇరుముడి ధరించి మండలకాలం కఠిన నియమ నిష్ఠలతో దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల కాలం దీక్ష తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అందరూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు కక్కెర్ల ఐలయ్య, తాడూరి ఉమేష్ శర్మ, అయ్యప్ప దీక్ష దారులు రూపిరెడ్డి రాకేష్ రెడ్డి, గుగులోత్ సుమన్, తాళ్ల ప్రణయ్ రెడ్డి, వరిపెల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ములుగులో చెక్కుచెదరని బిఆర్ఎస్ ఓటుబ్యాంక్..!

- **రెండు విడతల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు కేవలం 5000 ఓట్లు మాత్రమే తేడా**
- **ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారు**
- **బెదిరించినా, ప్రలోభాలు పెట్టినా బీఆర్ఎస్ కే అత్యధికంగా ఓటేశారు**
- **మంత్రి సీతక్క సొంతూరిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఉపసర్పంచ్ కావడమే నిదర్శనం**
- **బీఆర్ఎస్ నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్, వై.సతీష్ రెడ్డి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు నియోజకవర్గానికి సంబంధించి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. నా ఊరి గురించి మాట్లాడిన మంత్రి వారి సొంత ఊరిలో వారు నిలబెట్టిన అభ్యర్థి ఎప్పుడైనా గెలిచారా అని ప్రశ్నించారు. అందుకే సీతక్క సొంతూరు జగ్గన్నపేటలో నాయకులను భయపెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా ఏకగ్రీవం చేశారన్నారు. అయినా కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తికే ఉప సర్పంచ్ పదవి ఇచ్చారంటే బీఆర్ఎస్ బలం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. పోలింగ్ జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారనే భయంతో.. అభ్యర్థులను బెదిరించి మరీ.. కాంగ్రెస్ సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువగా మంత్రి సీతక్క గ్రామాల్లో తిరిగారని, గ్రామాల్లో లెక్కకు మించి హామీలు ఇచ్చారని అన్నారు. వెయ్యి మంది ఓటర్లు కూడా లేని గ్రామాల్లోకి వెళ్లి 100 నుండి 200 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీలు ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో మొత్తంగా 15వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని.. పంచాయతీ ఎన్నికల్లో సీతక్క ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలే నెరవేర్చని వారు.. ఇప్పుడు ప్రజలను మరోసారి మభ్య పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీనికి తోడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పోలీసు, కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు, ప్రజలకు పథకాల పేరు మీద బెదిరింపులు నెలరోజులుగా ములుగు నియోజకవర్గంలో సర్వసాధారణం అయిపోయాయన్నారు. స్వయంగా మంత్రి సీతక్క అక్కడే ఉండి పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. అయినా కూడా ములుగు ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచారన్నారు. ఏటూరునాగారం లాంటి కీలక పంచాయతీని బీఆర్ఎస్ కైవసం చేసుకుందన్నారు. అలాగే.. మొత్తం రెండు విడతలలో కలిసి కాంగ్రెస్ పార్టీకి 42వేల ఓట్లు వస్తే.. బీఆర్ఎస్ పార్టీకి 37 వేల ఓట్లు వచ్చాయన్నారు. అంటే రెండు పార్టీలకు కేవలం 5వేల ఓట్ల తేడా మాత్రమే ఉందన్నారు. సీతక్క ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా.. బెదిరించినా.. ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే నిలిచారన్నారు. కేసీఆర్ పై ప్రేమతో బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకు, అలాగే అధికార పార్టీ బెదిరింపులకు ఎదురునిలిచి మరీ ఈ ఎన్నికల్లో పోరాడిన అభ్యర్థులకు, అండగా నిలిచి, పనిచేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధికార పార్టీ బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని, రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రగామిగా ఉంచాలి: డీఎంహెచ్వో

**DD 9 వార్త మహబూబాబాద్ డిసెంబర్ 16:**



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్రబాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు మొదటి త్రై మాసికం లోనే చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని, రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ గర్భిణీ ల సమావేశంలో సాదారణ ప్రసవాల పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలపైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్త పోటు,డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు.మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు.సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము లో పుట్టిన శిశువు లందరికి సంపూర్ణ టీకాలను అంధించాలని, కీటక జనిత వ్యాధుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యలను చేపట్టాలని, క్షయవ్యాధి నివారణ లో భాగంగా అనుమానితులందరికి తెమడ పరీక్షలు చేయించాలని, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అంధించాలని

ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ వాల్య, సిహెచ్ఓ సక్కుబాయ్, ఆరోగ్య విద్యా బోదకులు రాజు, పురుషోత్తమ్, శారద, హెచ్ఈఓ లు స్వామి, లోక్య, డిపిఓ ఎన్హెచ్ఎం నీలోహన, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను పాటించాలి: మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

**DD 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్16:**

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని కొత్తపేట, నామాలపాడు లో గల ఇటుక బట్టీలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ ఇటుక బట్టీలను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. ఛత్తిసగడ్, ఒడిశా రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇటుక బట్టి లలో పనిచేస్తున్న కూలీల పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. పొట్టకూటి కోసం వలస కూలీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చారని వారి భద్రత బట్టి యజమానుల దే అన్నారు. బట్టిల లో కూలీల చేత వెట్టి చాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు కచ్చితంగా పాటించాలన్నారు.

ఇటుక బట్టిలలో పనులు చేస్తున్న కూలీలతో చట్టవిరుద్ధంగా పనులు చేపించడకూడదన్నారు.కూలీలకు వారికీ చట్ట పరంగా కనీస వేతనం చెల్లించాలని, నిర్బంధ కూలీలు గా వారిని భావించి వారితో బలవంతంగా రాత్రి పగలు కూడా నిర్ణీత సమయం లేకుండా పని చేపించడం చేయకూడదు అన్నారు. వారికీ




కనీస అవసరాలు అనగా త్రాగునీరు, సరైన వసతి, ఆసుపత్రి, మరియు కూలీల పిల్లలకు చదువుకోవడానికి కనీస ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఉచిత న్యాయ సహాయాన్ని గురించి వివరించిన న్యాయవాది అవసరమైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ ను సంప్రదించి ఉచిత సేవలు పొందవచ్చు అన్నారు.

# మంథని మార్కెట్ వ్యాపారస్తులకు గౌరవ హైకోర్టులో ఊరట...!

- **తరలింపు, కూల్చివేతలు నిలిపివేత.....**





**మంథని డిసెంబర్ 16 (డిడి 9 వార్త):**

మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న పాత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పిటిషన్ దారులకు మార్కెట్ తరలింపు కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక నిర్మాణాలు చేసేదాకా రెండు నెలల పాటు గడువు ఇస్తూ, నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విధిస్తూ గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే... పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న పాత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ లో కొత్త నిర్మాణాల కోసం గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 4కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు దాదాపు 50 మందికి పైగా ఉన్న కూరగాయలవ్యాపారుల కోసం బొక్కల వాగు కట్టపై దాదాపు 40షెడ్ లను తాత్కాలికంగా వెదురు తడకలతో ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ఎండకు, వానకు, చలికి, కుక్కలు, పందులు, కోతుల నుండి రక్షణ లేకుండా కొత్త మార్కెట్ నిర్మాణం అయ్యే రెండు మూడు ఏండ్ల దాకా వ్యాపారం చేసుకోవడానికి నాలుగున్నర లక్షలతో నాసిరకం సామాగ్రి తో నిర్మాణం చేసి వ్యాపారస్తులను బలవంతంగా తరలించడానికి గాను మంథని మున్సిపల్ రెండు రోజుల నుండి పలు శెట్టర్ల ను ఖాళీ చేయిస్తూ కూల్చి వేతలు మొదలు పెట్టినారు. అదేవిధంగా గాజులు, పూసలు, ఇతర అలంకరణ సామాగ్రి వ్యాపారులు 15మంది,మసాలా, ఆలుగడ్డ, ఉల్లిగడ్డల వ్యాపారులు మరో 8మంది ఉండగా వీరికి ఎలాంటి పునరావాసం కల్పించకుండా ఉన్న షెట్టర్లను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు హుకుం జారీ చేసి, ఆ పక్కనే పునాది స్థాయిలో ఉన్న కట్టడాలను రెండు రోజుల కింద తొలగించి, మిగతా వారికి రెండు రోజుల సమయం ఇస్తూ అల్టీమేటం జారీ చేశారు.త్వరలో కూరగాయల మార్కెట్, ఆతరువాత చికెన్, మటన్ మార్కెట్ తరలించడానికి మున్సిపాలిటీ అన్ని రంగం సిద్ధం చేసుకొన్నారు. దీనిపై మంథని కూరగాయలు మర్చేంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధం రవీందర్, ఉపాధ్యక్షులు కోరవేనా సతీష్, స్ట్రీట్ వెండర్ ఎడ్ల సాగర్ తదితరులు మంథని మార్కెట్ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదు గానీ మా వ్యాపారం గురించి ఎలాంటి జాగ్రత్త లు తీసుకోకుండా చట్ట ప్రకారం మాకు సరియైన సౌకర్యాలతో పునరావాసం కల్పించకుండా, అది కూడా మార్కెట్ కూల్చి వేతకు దాదాపు 7లక్షల రూపాయలకు పైగా నిధులతో ఈ ప్రోక్యూర్ టెండర్ దాఖలు కోసం ఈనెల 11 నుండి ఈనెల 16వరకు గడవు ఇచ్చి, డెమోలిషన్ టెండర్ అగ్రిమెంట్ కాక ముందే మున్సిపాలిటీ అతి ఉత్సాహంతో మార్కెట్ కూల్చివేత పనులు మొదలు పెట్టడం పై వ్యాపారులు గౌరవ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఓవైపు రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు కాగానే మంథని మున్సిపల్ అధికారులు వెజ్ మార్కెట్ కరెంటు కట్ చేయడమే కాకుండా అఘుమేఘాల మీద మంథని మున్సిపల్ కమిషనర్ గారు రాత్రికి రాత్రే గౌరవ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గారికి ఇంస్ట్రక్షన్స్ పంపి మార్కెట్ వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలతో తాత్కాలిక షెడ్లు వేసి తరలింపు కొరకు పనులు సిద్ధం చేశామని, గత మూడు నెలలుగా పలు దఫాలుగా వారితో చర్చలు జరిపామని, అందుకు కొందరు అంగీకారం తెలుపారని దాఖలు అయిన రిట్ పిటిషన్ ను డిస్మిస్ చేయాలని మున్సిపల్ అధికారులు కోరారు. కాగా ఇట్టి పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపిన గౌరవ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ బి. విజయ్ సేనా రెడ్డి గారు మున్సిపాలిటీ అధికారులు వ్యాపారస్తులకు సరియైన పునరావాసం కల్పించేంత వరకు ఎలాంటి పనులు చేపట్ట రాదనీ, రెండు నెలల్లో వ్యాపారస్తులకు కావాల్సిన సౌకర్యాలతో షెడ్ లు నిర్మాణం చేసిన తర్వాత మాత్రమే వారిని తరలించాలని, ఆ తర్వాత నూతనంగా నిర్మాణం చేసిన మార్కెట్ లో తిరిగి వారికి కేటాయింపు చేయాలని, ఇవన్నీ కూడా తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ చట్టం 2014 మరియు పునరావాస సెక్షన్లు పాటిస్తూ చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని గౌరవ న్యాయమూర్తి గారు ఉత్తర్వులు జారీ చేశారు.కాగా ఇట్టి పిటిషన్ ను హైకోర్టు న్యాయవాది శ్రీమతి షకీరా బేగం గారు దాఖలు చేయగా హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యానారాయణ పిటిషన్ దారుల తరపున తమ వాదనలు వినిపించారు

# గెలుపు–ఓటములు తాత్కాలికమే... ప్రజా సేవ శాశ్వతం – కటుకూరు శ్రీనివాసరెడ్డి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 16, డి డి 9 వార్త**



తిరుమలాయపాలెం, ఎన్నికల ఫలితాలతో ఎవ్వరూ నిరుత్సాహానికి లోనుకావాల్సిన అవసరం లేదని, గెలుపు -ఓటములు రాజకీయాల్లో సహజమని కటుకూరు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఓటమి వచ్చినప్పటికీ తాను ప్రజలకు దూరం కాబోనని, ప్రజల మధ్యే ఉంటూ గ్రామ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటిలాగే అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ ఎన్నికలు ఒక పరీక్ష మాత్రమే. ఫలితాలు ఎలా ఉన్నా ప్రజలపై ఉన్న ప్రేమ, బాధ్యత ఎప్పటికీ తగ్గవు. నా జీవిత లక్ష్యం ప్రజా సేవ. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటాను. గ్రామంలోని ప్రతి సమస్య నా బాధ్యతే” అని అన్నారు.

ఈ ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన సీపీఐ, బీజేపీ, టీడీపీ, బీఎస్పీ, ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు, అలాగే నిస్వార్థంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ప్రేమ, ఆదరణే తనకు నిజమైన గెలుపు అని పేర్కొన్నారు.

పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, “ఎవరూ నిరుత్సాహపడవద్దు. ఇది ముగింపు కాదు, కొత్త ఆరంభం. మీ ప్రతి అడుగు ప్రజల కోసమే పడింది. మీ శ్రమ వృథా కాలేదు. రానున్న రోజుల్లో మరింత బలంగా, ఐక్యతతో ప్రజల కోసం పోరాడుదాం” అని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగుతుందని, గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం తన వంతు బాధ్యతను పూర్తి చేస్తానని కటుకూరు శ్రీనివాసరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ప్రజలే తన బలం, ప్రజలే తన గమ్యం అని, ప్రజల విశ్వాసాన్ని ఎప్పటికీ వదులుకోనని ధైర్యంగా తెలిపారు.



# ఆర్ జి3 జి ఎం ను కలిసిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 16 (డిడి 9 వార్త):**

ఆర్ జి 3 జియం ను గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాం కుమార్ లతోపాటు ప్రెస్క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జియం ప్రెస్ క్లబ్ సభ్యులను పరిచయం చేసుకొని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాంసుందర్ గార్లను శాలువాలతో సన్మానం చేసి పూలా బొకేను బహుకరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జియం మాట్లడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ సింగరేణి సంస్థ ద్వారా పారిశ్రామిక సత్ సంబందాలు మెరుగుపరుచుటకు పత్రిక ముఖంగా ఎల్లవేళలా తమకు తోడ్పాటు సహాయ సహాకారాలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి కార్యవర్గం సభ్యులు జియం లలిత్ కుమార్ కు శాలువాలతో సన్మానం చేసి బోకే అందజేశారు. ఈ కార్యక్రములో యస్.ఓ టు జియం చంద్రశేఖర్, డి.వై పియం వేణు, సీనియర్ పివో హనుమంతరావు, నూతనముగా ఎంపికయిన ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు డి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి టీ.రాజకుమార్, ఉపాధ్యక్షులు తగరపు శంకర్, కేఎస్ వాసు, ఇజగిరి శ్యాం, జాయింట్ సెక్రెటరీ : మామిడి అశోక్, బిక్షపతి, కార్యవర్గ సభ్యులు : తిరుపతి రెడ్డి, బొల్లం మధు, జడల సంపత్, నరేందర్ రెడ్డి, దెబ్బేట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి..

- **-జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో.**

**కొత్తగూడెం లీగల్ :**

ఈనెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.






# మేడారం ఆర్ టీ సి డిపోను సందర్శించిన ఆర్ టీ సి వైస్ చైర్మన్ నాగిరెడ్డి

- **ఆర్టీసీ మరియు పోలీస్ వ్యవస్థ బలోపేతం దిశగా సమీక్షా సమావేశం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ టీ ఎస్ దివాకరా ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకాన్

టీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏడీజీ నాగిరెడ్డి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ డిపోను ఈ రోజు పరిశీలించారు.

ఈ సందర్భంగా బస్సుల ప్రాంగణం, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబందించిన ప్రణాళికను ఆయన పరిశీలించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత జాతర కన్నా బస్సులు అందుబాటులో ఉన్నందున ట్రాఫిక్ జాం అవకుండా తగిన జాగ్రత్తలపై ఎస్ పి తో చర్చించారు. ఆర్టీసీ అధికారులకు నిరంతరం సహకరిస్తూన్న పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

జాతర సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని, అలాగే డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఆర్టీసీ అధికారులు పోలీసులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు ఓ ఎస్ డి శివమ్ ఉపాధ్యాయ ఐ పి ఎస్, ఆర్ టీ సి ఈ డి ఎం మునిశేఖర్ ఈ డి ఈ వెంకన్న, ఈ డి సాల్మన్ ఆర్ ఎం విజయ భాను, ఆర్ ఎం రవి చంద్ర, ములుగు డి ఎస్ పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శంకర్,పస్రా సి ఐ దయాకర్, ఆర్ ఐ అడ్మిన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మేడారం సర్పంచ్ పీరీల భారతి వెంకన్న ను సన్మానం

- **గజ్జల రాజశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్.**

**తాడ్వాయి ( డిసెంబర్ 16 డిడి 9 వార్త ) :-**

ఈ నెల 11 న జరిగిన స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మేడారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పీరీల భారతి వెంకన్న గార్లను భారీ మెజారిటీతో గెలిపించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి ఘంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన తాడ్వాయి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ... మేడారం గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తానని నా ఎన్నికకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు అని తెలిపారు.... ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గజ్జల సంపత్ , మేడారం గ్రామ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.



# హస్నాబాద్ గ్రామంలో వినూత్నంగా కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ ప్రారంభం

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 16, డిడి 9 వార్త**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఒక పద్మశాలి కులానికి చెందిన నిరుపేద కుట్టుమిషన్ వ్యాపారి వినూత్న ఆలోచనతో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసి గ్రామస్థులకు అందుబాటులో ఉండే సేవలను ప్రారంభించారు. సామాన్య ప్రజలకు భారం కాకుండా అతి తక్కువ ధరలకు మహిళలకు బ్లౌజులు, శారీలపై ఆకర్షణీయమైన ఎంబ్రాయిడింగ్ వర్క్ చేసి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోనే ఆధునిక ఎంబ్రాయిడింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో మహిళలు, కూలి పనిచేసే కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి



. ఈ ప్రయత్నం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ నైపుణ్య ఆధారిత ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

హస్నాబాద్ గ్రామంలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరిన్ని కుటుంబాలు చేపట్టి, వివిధ నైపుణ్య వర్కులకు సంబంధించిన మిషన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత ఉపయోగకరమైన సేవలు అందించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.



# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 17:**

శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెలలలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో .. మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 563 కలవు.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ -02, ఏసీపీ -07, సీఐలు -32, ఎస్ఐలు -97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు -520, హోం గార్డులు -240, ఆర్మ్డ్ సిబ్బంది -190, క్యూ ఆర్ టీ,టీమ్స్-54, రూట్ మొబైల్ పార్టీలు -57,

మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్‌సను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు అంతా సిద్ధం..

- **మండల ప్రత్యేక ఎన్నికల అధికారి డి. సంజీవరావు.**

**డిసెంబర్ 16 డిడి 9 వార్త వెంకటాపురం.**




ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించడానికి జోనల్ ఆఫీసర్స్, పీఓ, ఏపీవో, మండల ఎలక్షన్ మోడల్ ఆఫీసర్, సహా జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నియమించడం జరిగిందని, వెంకటాపురం మండల ప్రత్యేక అధికారి డి సంజీవరావు తెలిపారు.

వెంకటాపురం మండలంలో మొత్తం 25,336 ఓటర్లు ఉన్నారని వారిలో 11,870 మంది పురుషులు, 13,465 మంది మహిళా ఓటర్లు, ఒక ఇతర ఓటర్ అని 17వ తేదీన జరిగే ఎన్నికలలో తమ ఓటు హక్కును ఉపయోగించుకోబోతున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సమాగ్రిని డిస్ట్రిబ్యూషన్ చేయడానికి ఆరు కౌంటర్లను, ఒక ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని సిబ్బంది హాజరు కోసం అటెండెన్స్ కౌంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ మెటీరియల్స్ పోలీస్ కేంద్రాల వద్దకు చేర్చడానికి 8 బస్సులను 8 గ్రూప్లలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని, రిటర్నింగ్ అధికారులకు బ్యాలెట్ పేపర్లు, ఇండెలిజబుల్ ఇంక్, ముద్రలను అందజేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులకు మెటీరియల్స్ అందజేయడం జరిగిందని 16వ తేదీ సాయంత్రం వరకు పోలీస్ సిబ్బంది బందోబస్తుతో పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందని ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులను సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు.

## కూనవరం గ్రామ పంచాయతీ ప్రజలకు
# కృతజ్ఞతలు తెలిపిన సకిని అశ్విని..

**మణుగూరు.డిసెంబర్ 16 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీకి మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సి పి ఎమ్ పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీమతి సకిని అశ్విని కూనవరం గ్రామ పంచాయతీ ప్రజలకు, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు, అలాగే సి పి ఎమ్ పార్టీ నాయకులకు, మరియు కార్మిక సంఘాల నాయకులకు,ముఖ్యంగా తనపై నమ్మకముంచి తనకు ఓటువేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. ఆమె మాట్లాడుతూ..రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికలలో మేము ఓటమి చెందినప్పటికీ కృంగి పోలేదని,నిరంతరం ప్రజా క్షేత్రంలోనే ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కూనవరం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తామని ఆమె తెలిపారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో తమకు(బ్యాటు గుర్తు) పోలైన ఓట్లు 1709 ఇది మామూలు విషయం కాదని, మా బలానికి,ప్రజలకు మా పార్టీ పైన ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని, బి జె పి అభ్యర్థి కొంతమేర ఓట్లను చీల్చినా కూడా ప్రజల్లో తమ బలమెంతో తెలిసిందని, ఇదే అభిమానం ప్రజల యొక్క మద్దతు తో భవిష్యత్తులో పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గారి నాయకత్వంలో మా పోరాటం కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

తనపై నమ్మకముంచి ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించిన రేగా.కాంతారావు గారి కి,నామినేషన్ వేసిన నాటినుండి తమ వెన్నంటే ఉండి తమ సహాయ సహకారాలను అందించిన మణుగూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు,కూనవరం గ్రామ పెద్దలకు మరొక్కసారి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ..రాబోయే రోజుల్లో కూడా మీ అందరి ఆదరాభిమానాలు మాపై ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు.



# అభివృద్ధికి పట్టం కట్టిన తిరుమలాయపాలెం ప్రజల రుణం తీర్చుకుంటాం
## – తాటికొండ కిరణ్ కుమార్

**తిరుమలాయపాలెం, డిసెంబర్, డిడి 9 వార్త**

తిరుమలాయపాలెం గత పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దోపిడికి గురైందని, ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిని చూసే జ్ఞానవంతులైన తిరుమలాయపాలెం ప్రజలు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని టీడీపీ-సీపీఐ కూటమికి ఘన విజయం అందించారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు



తాటికొండ కిరణ్ కుమార్ తెలిపారు.

ఇండ్లు లేని నిరుపేదలు స్వయంగా ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీల పెంపు, మారుమూల గ్రామాలను అనుసంధానించే బీటీ రోడ్లు, గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఇవన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయన్నారు.బందీ అయిన పాలనకు విముక్తి కలగజేస్తూ అభివృద్ధిని కోరుకున్న తిరుమలాయపాలెం ప్రజలు, గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధారావత్ సుజాత - నరసింహారావును 310 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడమే కాకుండా, ఉపసర్పంచ్‌గా బుర్ర శ్రీనివాస్‌ను, వార్డు సభ్యులుగా కొలిచలం కవిత, మాచర్ల నాగజ్యోతి, మల్లిడి భాగ్యమ్మ, వార నాగరాజు, నేలమరి రాము, ఉండేటి ధర్మరాజు, లింగపల్లి సురేష్‌లను గెలిపించి మొత్తం 8 వార్డులు అందించి తమపై మరింత బాధ్యత మోపారని పేర్కొన్నారు.మార్పు కోరిన తిరుమలాయపాలెం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి కష్టనష్టాల్లో కాదు - ఇందిరమ్మ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఇంటింటికీ చేరవేసే దిశగా ఎప్పుడూ ముందుంటామని తాటికొండ కిరణ్ కుమార్ భరోసా ఇచ్చారు.

# ఓడెడ్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తి కీర్తనలు**



**మంథని డిసెంబర్,15 (డిడి 9 వార్త):**

ముత్తారం మండలం లోని ఓడేడు గ్రామంలో సోమవారం రోజు రాత్రి గ్రామ మాజీ సర్పంఇల్లందుల అశోక్ గౌడ్. స్వామి 18వ శబరి యాత్ర ముగించుకునే సందర్భంగా శ్రీ సాయికిరణ్ శర్మ గురు స్వామి దివ్య హస్తములచే నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి భక్తి కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడడం చాలా గొప్పగా ఉందన్నారు అయ్యప్ప స్వాములు మాల ధరించి కటిక లెక్కచేయకుండా ఆచరించే గొప్ప మాల ధారణ విశేషమైనదిగా తెలిపారు అయ్యప్ప ఆశీస్సులతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించినట్లు వారు తెలిపారు. మహా పడిపూజ కార్యక్రమంలో సదానందం, రాజు, రవికుమార్ బృందంచే భజన కీర్తనలతో హెూరెత్తించారు. స్వామియే శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఓడేడ్ గ్రామం మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, అయ్యప్ప స్వాములు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ రెడ్డి సత్యనారాయణ బస్ వోజు శ్రీనివాస్, నరేడ్ల రమేష్, జంగ వెంకట్ రెడ్డి, నరేందర్, తో పాటు పెద్దసంఖ్యలో భక్తులు, గ్రామస్థులు షేరు స్వామి, ఎర్రవెల్లి పాపరావ్, ముస్కే సదానందం, దాసరి రవీందర్ దాసరి దామోదర్, పాటలతో అలరించిన అయ్యప్ప స్వామి సదానందం రాజు రవికుమార్ పాల్గొన్నారు.

# ఆర్ జి1 ఏరియాలో పర్యటించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్

- **బాధ్యతలు తీసుకొన్న సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ పి. బాలరాజు ...**



**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

తొలిసారిగా ఈరోజు RG1 ఏరియా పర్యటనకు వచ్చిన సందర్భముగా RG 1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఏరియా జియం శ్రీ లలిత్ కుమార్ శాలువా కప్పి మొక్కను అందచేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి S&PC కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడి మరియు సేక్యూరిటి సిబ్బంది బొకే అందించి శాలువాతో సన్మానించి స్వాగతం పలికినారు.

ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. బాలరాజు భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు,సౌకర్యాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం RG 1 ఏరియాలో ఓ.సి.5 చెక్ పోస్టులను తనిఖీ చేశారు. అక్కడ కోల్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన లారీలను చెక్ అవుట్ ఎలా చేయాలి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ గారు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గారికి వివరించడం జరిగినది. అక్కడినుండి సెంట్రల్ స్క్రాప్ యార్డ్ తనిఖీ చేయడం జరిగినది.

ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గారు భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత మరియు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటిస్తూ, సంస్థ ఆస్తులు మరియు సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అలాగే సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జియం చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ , హన్మంతరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్స్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ను సందర్శించిన విదేశీయులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



రామప్ప దేవాలయం ను సందర్శించిన విదేశీయులు

మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయం ను మంగళవారం నార్వే అమెరికా దేశాలకు చెందిన కట్రీస్ ఆర్ మదర్వేల్, రాధవన్, భుపేందర్ కత్రీ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశిష్టత గురించి స్టేట్ గైడ్ కరుణానిధి, టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ లు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించిన డి ఎమ్ వై.నాగిరెడ్డి

**మణుగూరు.డిసెంబర్ 16 (డి డి 9వార్త)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు.మేడారం పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి ఎస్ ఆర్ టి సి) మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మణుగూరు ఆర్టీసి డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో పరిసరాలను పరిశీలించారు. అనంతరం బస్సుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుతం 75 సర్వీసులు నడుస్తున్నాయని,ప్రయాణికుల అవసరాలను దృష్టి లో ఉంచుకుని అవసరమైన చోట కొత్త సర్వీసులను పెంచుతామని ఆయన తెలిపారు.మేడారం పర్యటనలో భాగంగానే మణుగూరు డిపోను సందర్శించానని ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తెలిపారు.

# మల్లూరులో శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో మాస కళ్యాణం ఘనంగా నిర్వహణ

**మంగపేట డిసెంబర్ 16డీడీ 9వార్త**

ములుగు జిల్లా, మంగపేట మండలం, మల్లూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అమ్మవార్లకు శాంతి కళ్యాణం మాస కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ పవిత్ర కార్యక్రమాన్ని దేవస్థాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, కార్యక్రమం శాంతియుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది





## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉపసర్పంచ్ బానోత్ కొండ

**బోనకల్,డిసెంబరు16,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని హరిజన కాలనీలోగల న్యామ్ చర్చ్‌లోనిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో బోనకల్ గ్రామ ఉప సర్పంచ్ బానోత్ కొండ పాల్గొన్నారు. ముందుగా చర్చ్ నిర్వహకులు ఐజెక్ పాల్ ప్రార్థన నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బానోత్ కొండ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలలో నన్ను ఆహ్వానించటం ఆనందంగా ఉందని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో... అంతటి శ్రీను, తేలూరి రమేష్, అంతోటి దిలీప్, తోటపల్లి జయరాజు, నాగరాజు, అంతోటి ఆదినారాయణ, అంతటి రమేష్, అన్నిపాక రమేష్, బొబ్బిళ్ళ పాటి రాజు, అచ్యుత్ పవన్, నరపోగు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జవహర్‌నగర్ సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన వజ్రేష్ యాదవ్

**మేడ్చల్,డిసెంబర్ 16,(డిడి9 వార్త)**

నియోజకవర్గంలోని జవహర్‌నగర్ సర్కిల్‌లో నెలకొన్న పలు కీలక సమస్యల పరిష్కారానికి మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

జవహర్‌నగర్‌ను 'మినీ భారత దేశం'గా అభివర్ణించిన వజ్రెష్ యాదవ్, ఇక్కడ సుమారు 200 కాలనీల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. అయితే, గత ప్రభుత్వాలు జారీ చేసిన 58, 59 జీవోల ద్వారా పట్టాలు పొందినప్పటికీ, ప్రస్తుతం పాత ఇండ్ల స్థానంలో కొత్త పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి లేదా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం కింద ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడం లేదని పేర్కొన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా, జవహర్‌నగర్ పరిధిలో ఇంకా మిగిలి ఉన్న ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉండటంతో, అక్కడ చేపట్టాల్సిన ఓపెన్ జిమ్‌లు, సమీకృత మార్కెట్, క్రీడా ప్రాంగణాల వంటి ప్రజాప్రయోజన పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు ప్రయివేటు వ్యక్తులు ఖాళీ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, తక్షణమే జోక్యం చేసుకుని ఆ భూములను కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ మనూ చౌదరి సానుకూలంగా స్పందిస్తూ, జవహర్‌నగర్ ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారని వజ్రెష్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**చర్ల, డిసెంబర్ 16 (డిడి 9 వార్త )**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చదివే గిరిజన విద్యార్థినుల విద్య బలోపేతం కావడానికి ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థినులను ఐఐటిజేఈఈ మరియు నీట్ ఎంట్రన్స్ పరీక్షలు రాసేలా వారిని సిద్ధం చేయాలని, విద్యార్థినులకు ప్రేరేపించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ముందస్తుగా క్రమబద్ధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట విద్యార్థినులకు సూచించారు. మంగళవారం దుమ్ముగూడెం, చర్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలు మరియు బోధన సిబ్బందితో



ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేజీబీవీ లలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది, తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులను తనిఖీ చేసి విద్యార్థినులకు వండిన ఆహారాన్ని విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం నూతనంగా మెనూ ప్రకారం ప్రతిరోజు అల్పాహారం దగ్గర నుండి రాత్రి భోజనం వరకు సక్రమంగా వంటచేసి వడ్డించాలని, వంట సిబ్బంది పరిశుభ్రతతో పాటు వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలు తినే ముందు ఉపాధ్యాయ సిబ్బంది ముందుగా భోజనం చేసిన తర్వాతనే పిల్లలకు వడ్డించాలని అన్నారు. అలాగే విద్యార్థినుల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థినుల ఆరోగ్యంతో పాటు తగిన భద్రత మరియు వారి యోగక్షేమాలు సంబంధిత విద్యాలయం ప్రిన్సిపాల్ పర్యవేక్షిస్తూ ఉండాలని, జిల్లాలోని ఆరు కేజీబీవీ లలో అనారోగ్య గదుల(సిక్ రూమ్స్)లో విద్యార్థినిలకు సరైన పడకలు లేవని గమనించి చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలంలో కేజీబీవీ లలో సిక్ రూమ్స్ లో పడకలు మరియు ఇతర ముఖ్యమైన చిన్న అవసరాలను వెంటనే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, విద్యార్థినీలలో కంప్యూటర్ అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు రచన నైపుణ్యాలను బలోపేతం చేయడానికి విద్యార్థినులకు తగిన సూచనలు, సలహాలు అందించారు.

# 'ఆమె' ను గెలిపించుకున్నారు....

- **కన్నాల వార్డు మెంబర్ గా సామాన్య మహిళకు పట్టం.. రాజకీయాలకు, ప్రలోభాలకు లొంగని గ్రామం...**
- **మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ అనుచరులకు షాక్..**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 16 (డిడి 9 వార్త);**

ఆ గ్రామస్థులు రాజకీయాలకు, ప్రలోభాలకు లొంగలేదు. ఓ సామాన్య మహిళను గెలిపించుకున్నారు. ఇందులో విశేషం ఏమి ఉంటుందనే కదా మీ ప్రశ్న.. ఔను ఆలోచించి పరిశీలించి చూస్తే.. ఆశ్చర్యమే అంటారు. భావితర రాజకీయాలకు చక్కటి బాటను నిర్మించారు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీ ప్రజలు. ఇటీవల గ్రామ పంచాయతీకి జరిగిన రెండో విడత ఎన్నికల్లో ఆ గ్రామ మొదటి వార్డు సభ్యురాలిగా కాసర్ల రాజేశ్వరి (బుజ్జక్క) అసాధారణ విజయం సాధించారు. అది కూడా అధికార పార్టీ అభ్యర్థిపైన గెలవడం అంటే సామాన్య విషయం కాదు. ఎందుకంటే అదే వార్డు స్థానంకు కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుడు తొగరి తిరుపతి తన కుమారుడు సాయి సుష్మిత్ తో పోటీ చేయించాడు. ప్రస్తుత కార్మిక మంత్రి, చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు ప్రధాన అనుచరుడిగా పేరున్న తొగరి తిరుపతి పాచికలు ఎక్కడా పారలేదు. మంత్రి వివేక్ కు ముఖ్య అనుచరుడిగా



తన కుమారుడిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేసినప్పటికీ ఆ గ్రామస్థులు ఓ సామాన్య మహిళనే గెలిపించుకొని వారూ గెలిచారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడికి కోలుకోలేని పరాజయంను పరిచయం చేశారు. తమ గ్రామంకు కావల్సింది రాజకీయ నేతలు కాదనీ, ప్రజల మధ్య ప్రజలతో సత్సంబంధాలు పంచుకునే వ్యక్తులు కావాలని నిరూపించారు. అందుకేనేమో ఓ సాధారణ మహిళ కాసర్ల రాజేశ్వరికి ఓటు వేసి గెలిపించుకున్నారు. ఇక్కడ గమనించాల్సింది మరోటి కూడా ఉంది. మంత్రి వివేక్ కు అనుచరుడిగా చెప్పుకుంటున్న సదరు రాష్ట్ర నాయకుడి సతీమణి లావణ్యను సైతం 10వ వార్డు స్థానంలో పోటీ చేయించగా, అక్కడా ఓటమి తప్పలేదు. ఆ వార్డులో సైతం సామాన్య అభ్యర్థికి పట్టం కట్టారు. గ్రామస్థుల విలక్షణమైన తీర్పుతో కన్నాల గ్రామం కొత్త తరం రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు.

## భద్రాద్రిలో వైభవంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

**భద్రాచలం, డిసెంబర్ 16 (డిడి9 వార్త)**

భద్రాచల పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు గోదావరి నది నుంచి పవిత్ర తీర్థ బిందెను తీసుకొచ్చి, ఉదయం 11.45 గంటలకు ఆలయానికి చేరుకున్నారు. అనంతరం మూలవరులకు ఏకాంత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యమిక ఆరాధన కార్యక్రమాన్ని చేపట్టి, అమ్మవారికి ప్రత్యేకంగా పొంగలి నివేదన చేశారు. మధ్యాహ్నం తిరుప్పావై సేవాకాలాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి, స్వామి వారికి నివేదన సమర్పించారు. ధనుర్మాసం ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. ఈ మాసోత్సవాలు నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. మంగళవారాన్ని పురస్కరించుకుని దాసాంజనేయస్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక అభిషేకం కనులపండువగా జరిగింది. అదేవిధంగా నిత్య కల్యాణ మండపంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నిత్యకల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు.



## పెండింగ్ వేతనాలు ఇప్పించండి...

- **డిప్యూటీ సిఎం కు గ్రామ పంచాయతీ కార్మికుల వినతి.**

**చింతకానీ,డిసెంబరు16,(డీడీ9 వార్త):**

గత 3 నెలల వేతనాలు రాక మండలంలోని గ్రామ పంచాయతీ (జగన్నాథపురం,కోదుమూరు, లచ్చగూడెం,మత్కేపల్లి, నాగులవంచ,పందిళ్ళపల్లి, వందనం,రామకృష్ణాపురం) గ్రామ పంచాయతీల సిబ్బంది కడు తీవ్ర ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటున్నారని,మండలం లో కేవలం ఈ 8 గ్రామ పంచాయతీల సిబ్బందికి జూలై, ఆగస్టు మరియు అక్టోబర్ నెలలకు సంబంధించిన వేతనాలు రాలేదని,వేతనాలు వచ్చేలా చొరవ చూపాలని విన్నవించడం జరిగింది. ఇందుకు స్పందిస్తూ రాష్ట్రం మొత్తం మీద ఎక్కడ పంచాయతీ వర్కర్స్ వేతనాలు ఆగలేదని,సమస్య ఎక్కడ వుందో విచారించి వేతనాలు వచ్చేలా చూస్తానని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పంచాయతీ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం కు గ్రామ పంచాయతీ సిబ్బంది ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు,కంభం పద్మ,భహాటం ఫణిరాజు (జిల్లా కమిటీ సభ్యులు), షేక్ బాషా సాహెబ్, కందిమళ్ళ బుచ్చిబాబు,మంద రాజ్కుమార్,తురక వెంకటేశ్వర్లు, పడిశాల.గోపి,పడిశాల యశోద, ఓర్సుపుష్ప పాల్గొన్నారు.







# గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధి జరిగేలా సర్పంచులు పనిచేయాలి

- **ఓట్లు వేసిన వారితో పాటు, ఓట్లు వేయని వారినీ కలుపుకొని ముందుకు సాగాలి**
- **కొందరు కాదు... అందరూ ఎదగాలి**
- **సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది**
- **ప్రజాస్వామికంగా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి**
- **గ్రామాల అభివృద్ధిపై సర్పంచులకు దిశానిర్దేశం**
- **గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు**
- **తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**మధిర,డిసెంబరు16,(డీడీ9 వార్త):**
మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాల్లో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయితీ పాలకవర్గాల సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగగా కాంగ్రెస్ అభ్యర్థులు భారీ విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు.గెలిచిన సర్పంచులు ఎవరిగా ఉన్నా ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని,అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, చీరల పంపిణీ, వడ్డీలేని రుణాలు, రైతు భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా స్పష్టమైన ప్రణాళికలు రూపొందించామని, విడుదలైన వెంటనే రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఇందుకు నిదర్శనమని అన్నారు.


సర్పంచులు రాజకీయ భేదాలకు అతీతంగా పనిచేస్తూ విద్య, వైద్యం,గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిస్తూ,సమ సమాజ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు,ముఖ్య నాయకులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో మారుమ్రోగిన శరణ్ ఘోష

- **కాటాపురం రామాలయంలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలు**

**తాడ్వాయి | డిసెంబర్ 16 | డీడీ9 వార్త**
ఏజెన్సీ ప్రాంతం మొత్తం అయ్యప్ప స్వాముల శరణ్ ఘోషతో మారుమ్రోగింది. 40 రోజుల పాటు కఠిన దీక్షలు పాటించిన అయ్యప్ప భక్తులు మంగళవారం తాడ్వాయి మండలం కాటాపురం రామాలయంలో ఇరుముడి పూజలను ఘనంగా నిర్వహించారు. శబరిమలై యాత్రకు సిద్ధమైన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. మండలంలోని కాటాపురం, ఐలాపురం, దామెరవాయి, క్రాస్ రోడ్, బొస్తగుంపు తదితర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు 40 రోజుల దీక్ష పూర్తి చేసుకున్నారు. శబరికి బయలుదేరే ముందు ఇరుముడి కట్టుకునేందుకు గ్రామ రామాలయానికి చేరుకున్నారు. గురుస్వాములు అప్పాజీ తిరుపతి, ముంద్రాతి శ్రీను ఆధ్వర్యంలో పస్రాకు చెందిన పెద్ద గురుస్వాములు ఇరుముడి పూజలను నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పూజలు సుమారు 10 గంటల వరకు కొనసాగాయి. ఆలయాన్ని చుట్టూ అయ్యప్ప స్వాములు ప్రదక్షిణలు చేయగా, శరణం అయ్యప్ప అంటూ నినాదాలతో పరిసర ప్రాంతం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పురుషులు, మహిళలు, కుటుంబ సభ్యులు హాజరై అయ్యప్ప స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. శబరిమలై యాత్ర సురక్షితంగా పూర్తిచేసుకుని తిరిగి రావాలని భక్తులకు గ్రామ పెద్దలు దీవించారు.



**ముంద్రాతి నిఖిల్ స్వామి ఇంటివద్ద మహా అన్నదానం**

అయ్యప్ప మాల ధరించిన ముంద్రాతి నిఖిల్ స్వామి ఇంటివద్ద మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ముంద్రాతి శ్రీను-రాజశ్రీ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఐలాపురం, దామెరవాయి, క్రాస్ రోడ్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

**శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు**

మహా అన్నదానంలో భోజనం చేసిన అనంతరం అయ్యప్ప స్వాములు తలపై ఇరుముడి కట్టుకుని శబరిమలై యాత్రకు బయలుదేరారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గ్రామ ప్రజలు ఊరి బయట వరకు భక్తులను సాగనంపారు. ఆలయం నుంచి ఊరి చివరి వరకు సాగనంపడం ఆనవాయితిగా కొనసాగుతుండగా, ఇలా చేయడం వల్ల ముక్తి కలుగుతుందనే విశ్వాసం గ్రామంలో ఉంది.

# గర్భిణీలు తల్లి–శిశు ఆరోగ్యం మెరుగ్గా ఉండాలంటే తప్పనిసరిగా పోషక ఆహారం తీసుకోవాలి..

**పినపాక, డిసెంబర్ 16 (డి డి 9 వార్త)**
పినపాక , గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీగా సమతుల్యమైన పోషక ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. వారు మాట్లాడుతూ.. మంగళవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ ఆధ్వర్యంలో గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ

గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారమే గర్భస్థ శిశువు ఆరోగ్యానికి పునాది అవుతుందని ఆమె వివరించారు. ముఖ్యంగా , కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పండ్లు, పాలు, పెరుగు, గుడ్లు, పప్పులు, చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేయాలని తెలిపారు. పోషకాహార లోపం వల్ల రక్తహీనత, తక్కువ బరువు శిశువు జననం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన టీకాలు వేయించుకోవడం ఎంతో కీలకమన్నారు. కుటుంబ సభ్యులు గర్భిణీలకు పూర్తి సహకారం అందిస్తూ, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డాక్టర్ దుర్గాభవాని కోరారు...



# గిరిజన చిన్నారుల విద్య పునాది నుంచే బలోపేతం చేయాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్

- **- ఉద్దీపకం వర్క్ బుక్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచన**

**చర్ల డిసెంబర్ 16 (డిడి9 వార్త)**
గిరిజన చిన్నారుల విద్యను ప్రాథమిక స్థాయి నుంచే బలోపేతం చేసేందుకు చేపట్టిన సంస్కరణలను ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యతగా అమలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. చిన్నారులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేసి, తప్పులు లేకుండా క్రమపద్ధతిలో పదాలు రాసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం నాడు చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లో ఉన్న వద్దిపేట, ఉంజుపల్లి గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీవో స్వయంగా ఉపాధ్యాయుని పాత్ర పోషించి, పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, అధికారుల పేర్లు రాయించారు. ఉద్దీపకం వర్క్ బుక్‌లోని అంశాలు, చతుర్వేద పదాలు, గణితంలోని కూడికలు, తీసివేతలు, ఆంగ్ల పదాలను విద్యార్థులు అడిగిన వెంటనే బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్దీపకం వర్క్ బుక్‌లోని అంశాలను సొంతంగా రాసేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం కోసమే ఈ వర్క్ బుక్ ప్రవేశపెట్టామని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి రాయించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎస్‌సీఆర్‌పీలు తమ పరిధిలోని పాఠశాలలను ప్రతిరోజూ పర్యవేక్షించి, ఉద్దీపకం వర్క్ బుక్ అమలు సక్రమంగా లేని పాఠశాలలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ టీఏ శ్రీనివాస్, ఎస్‌సీఆర్‌పీ జయప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## రామాలయంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

- **అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన**

**భద్రాచలం, డిసెంబర్ 16 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ, నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారి ఆధ్వర్యంలో వివిధ పరికరాల సహాయంతో ఏ విధంగా అగ్ని ఏర్పడుతుంది, ఆ సమయంలో తీసుకోవలసిన నివారణ చర్యలను వారికి వివరించారు.

## మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

- **సిబ్బంది, విధులు, నూతన కార్యాలయం భవన నిర్మాణం వివరాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం**

**మధిర,డిసెంబరు 16,(డిడి9 వార్త):**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంగళవారం మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచుల అభినందన సభ అనంతరం ఆయన నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బందితో పలు అంశాలు చర్చించారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం డిప్యూటీ సీఎం కలియ తిరిగారు. ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు సిబ్బంది కి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులు వాటిని పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నూతన మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతను పరిశీలించారు.



# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ?

- **పీఎల్‌జీఏ మిలటరీ చీఫ్ బడె దామోదర్ అరెస్ట్ ?**
- **తాడ్వాయి మండలం కాల్వపెల్లిలో కలకలం**
- **పోలీసులకు పట్టుబడ్డాడా? లేక లొంగిపోయాడా?**
- **అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు**
- **ఆదిలాబాద్ సరిహద్దు అడవుల్లో మకాం వేసినట్టు సమాచారం**
- **గత ఏడాది మావోయిస్ట్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం**
- **మావోయిస్టు మిలటరీ శిక్షణలో పేరున్న నిపుణుడిగా గుర్తింపు**
- **హిడ్మా ఎన్‌కౌంటర్ తరువాత నాయకత్వంలో గందరగోళం**
- **కాల్వపెల్లి నుంచే పీపుల్స్ వార్ ఉద్యమానికి శ్రీకారం**
- **బడె కుటుంబానికి మావోయిస్టు ఉద్యమంతో దీర్ఘ అనుబంధం**


**ఏటూరునాగారం క్రైం | డిసెంబర్ 16 | డీడీ9 వార్త**

మావోయిస్టు పార్టీకి మరో కీలక ఎదురు దెబ్బ తగిలినట్లు ప్రచారం జరుగుతోంది. పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) మిలటరీ చీఫ్‌గా, అలాగే మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్న బడె దామోదర్ అలియాస్ చొక్కారావు విషయంలో ములుగు జిల్లాలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అతడు పోలీసులకు పట్టుబడ్డాడా? లేక లొంగిపోయాడా? అనే అంశంపై తాడ్వాయి మండలం కాల్వపెల్లి ప్రాంతంలో కలవరం చోటుచేసుకుంది.

మావోయిస్టు పార్టీలో ఆరితేరిన అనుభవం ఉన్న బడె దామోదర్‌ను గత ఏడాది కేంద్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. దీంతో పార్టీలో అతడి ప్రాభవం మరింత పెరిగింది. మిలటరీ వ్యూహాలు, యుద్ధతంత్రాలు, కేడర్‌కు శిక్షణ ఇవ్వడంలో దామోదర్ కీలక పాత్ర పోషించినట్లు భద్రతా వర్గాలు పేర్కొంటున్నాయి. వరుస ఎన్‌కౌంటర్లతో బలహీన పడిన మావోయిస్టు కేడర్‌లో మళ్లీ ధైర్యం నింపే ప్రయత్నాలు చేసిన నేతగా అతడికి పేరుంది. ఇటీవల హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో మావోయిస్టు నాయకత్వంలో అయోమయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో దామోదర్ తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నాడని, సుమారు 15 మంది కేడర్‌తో ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు అడవుల్లో మకాం వేసినట్లు పోలీసు వర్గాల సమాచారం. అయితే అతడు భద్రతా బలగాలకు చిక్కాడా? లేక నక్సల్ లొంగుబాటు విధానంలో భాగంగా లొంగిపోయాడా? అనే విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రకటన చేస్తేనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.

**కాల్వపెల్లి నుంచే ఉద్యమ ఆరంభం**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపెల్లి నుంచే అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం ప్రారంభమైంది. బడె దామోదర్ తొలుత దళ సభ్యుడిగా పీపుల్స్ వార్ పార్టీలో చేరాడు. బడె కుటుంబానికి మావోయిస్టు ఉద్యమంతో దీర్ఘ అనుబంధం ఉంది. పెద్దన్న బడె ప్రభాకర్ అప్పట్లో ఏటూరునాగారం ఏరియా కార్యదర్శిగా పనిచేశాడు. కాల్వపెల్లి సమీప అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయన మృతి చెందారు. తదుపరి 2008లో ఇదే మండలం నర్సాపురం సమీపంలోని దేవునిగుట్ట అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో ప్రభాకర్‌తో పాటు ఐదుగురు అంగరక్షకులు మృతి చెందారు. బడె కుటుంబానికి చెందిన పలువురు సభ్యులు మావోయిస్టు ఉద్యమంలోనే ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బడె దామోదర్ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శి స్థాయికి చేరి, పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. అనేక ఎదురు కాల్పుల్లో తప్పించుకున్న అతడి పరిస్థితిపై ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితి మావోయిస్టు వర్గాల్లోనే కాకుండా భద్రతా వర్గాల్లోనూ ఉత్కంఠను రేపుతోంది.



## రొట్టెటి వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ

- **రొట్టెటి వాగు బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి**
- **పనులు సకాలంలో పూర్తి చేయాలి - ఐటీడీఏ పీఓ బి. రాహుల్**
- **గిరిజనుల రవాణాకు త్వరగా వెసులుబాటు కల్పించాలని ఆదేశం**

**చర్ల, డిసెంబర్ 16 (డిడి9 వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల నుండి పూసుగుప్ప రోడ్డు మార్గంలో రూ. 4 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపడుతున్న రొట్టెటి వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించిన అనంతరం, బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు అత్యంత కచ్చితత్వంతో పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆయన ఆదేశించారు. గిరిజన ప్రాంత ప్రజల రాకపోకలకు అత్యంత ముఖ్యమైన ఈ బ్రిడ్జి నిర్మాణం సకాలంలో, నిర్ణీత గడువులోగా పూర్తి కావాల్సిన అవసరం ఉందని పీఓ రాహుల్ నొక్కి చెప్పారు. "నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి అయితే, ఈ ప్రాంతంలోని గిరిజనులకు వర్షాకాలంలో ఎదురయ్యే రవాణా కష్టాలు తొలిగి, వెసులుబాటు కలుగుతుంది. కాబట్టి, కాంట్రాక్టర్లు పనులను వేగవంతం చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని" ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ టి.ఎ. శ్రీనివాస్, ఎస్ సీ ఆర్ పీ జయ ప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు పీఓ సూచించారు.

# 250 కోట్ల మందికి 'మహాలక్ష్మి' లబ్ధి



- **ప్రయాణికుల భద్రతే మా ప్రథమ లక్ష్యం**
- **భద్రాచలంలో వెల్లడి**
- **మూడేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా ఎలక్ట్రికల్ బస్సులు**
- **భద్రాచలం విలేకర్ల సమావేశంలో ఆర్టీసీ సంస్థ ఎండి నాగిరెడ్డి**

**భద్రాచలం, డిసెంబర్ 16 డిడి9 వార్త**

భద్రాచలంలో రాష్ట్ర ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆర్టీసీ అధికారులతో డిపో, అంతరాష్ట్ర బస్సు సర్వీల విధానంపై చర్చించారు. అలాగే డిపోలో నెలకొన్న సమస్యలు, వాణిజ్య సముదాయాల వస్తున్న ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 10 వేల బస్సుల్లో ప్రతి రోజు 60 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నామని, భద్రాచలం పుణ్యక్షేత్రం కావడంతో ప్రయాణీకులకు మరిన్ని సేవలందించేలా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. పుణ్యక్షేత్రాలకు సైతం మహాలక్ష్మి పథకం ద్వారా ఎక్కువగా సద్వినియోగం చేసుకోవడంతో ఆలయాలకు సైతం ఆదాయం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. రెండేళ్లలో 2,500 కొత్త బస్సులు కొనుగోలు చేశామని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరో 600 బస్సులు కొత్తగా వారికి అప్పగించామని వివరించారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా ఎలక్ట్రికల్ బస్సులనే నడుపుతామని, ఇప్పటికే హైదరాబాద్‌తో అనుసంధానమై ఉన్న పరిసర గ్రామాలన్నింటికి ఎలక్ట్రికల్ బస్సులను తిప్పుతున్నామన్నా. ఆర్టీసీ సంస్థ ప్రయాణీకుల భద్రతకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ఆర్టీసీ సంస్థ ప్రస్తుతం లాభాలతోనే నడుస్తోందని, ఆదాయ, వ్యయాలు పెరగడం తగ్గడమనేది నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద కొంత మేరకు లాభాలు మెరుగయ్యాయన్నారు. అలాగే ఆర్టీసీకీ ప్రధాన సమస్యగా ఉన్న ప్రయవేటు బస్సులు ఆర్టీసీ బస్టాండు పరిసరాల్లో నిలపడాన్ని పూర్తిగా అరికట్టేందకు రవాణ శాఖ మంత్రితో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే అన్ని డిపోల పరిధిలో ప్రజలకు అనుకూలమైన సమయాల్లో మరిన్ని బస్సులు తిప్పడంపై ఆయా డిపోల డీఎంలు నిర్ణయం తీసుకుంటారని ప్రజలు ఇందుకు సహకరించాలన్నారు. భద్రాచలంకు సంబంధించి అంతరాష్ట్ర డిపో పర్మిట్ పరిధి మేరకు ఏపీకి బస్సులు నడుపుతామని, మరొన్ని బస్సులను పెంచాలనే విజ్ఞప్తిపై ఏపీ అధికారులతో సంప్రదిస్తామని అన్నారు. తెల్లవారుజాము సమయాల్లో బస్సులను పెంచడంపై పరిశీలిస్తామన్నారు.